ప్రతి ఒక్కరూ చెత్తను శుభ్రం చేసుకోవాలి

కామారెడ్డిలో స్వచ్ఛతలో పాల్గొన్న జిల్లా న్యాయమూర్తి

కామారెడ్డి, అక్టోబర్ 1 : ప్రతి ఒక్కరూ ఇంట్లో చెత్తను శుభ్రం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి డాక్టర్ సీహెచ్. వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్‌సింగ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి నాగారాణి, జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సీనియర్ న్యాయవాదులు, జిల్లా కోర్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి, జిల్లా కోర్టు సూపరింటెండెంట్ చంద్రసేన్‌రెడ్డి, శ్రీధర్, వెంకట్ రెడ్డి, భుజంగరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిఫ్ కోర్టు ఆవరణంలో..

బాన్సువాడ, అక్టోబర్ 1 : పట్టణంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు సివిల్ జడ్జి కుమారి భార్గవి, న్యాయవాదులు చెత్తను ఏరివేశారు. కార్యక్రమం లో న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, ఏజీపీ ఎంఏ ఖలీల్, న్యాయవాదులు భూషణ్‌రెడ్డి, రమాకాంత్‌రావు, రాంరెడ్డి, మొగులయ్య, సయ్యద్ హమీద్, కోర్టు సిబ్బంది శ్యాం పాల్గొన్నారు.

వృద్ధులు ఆరోగ్యంగా ఉంటూ సామాజిక సేవలో పాల్గొనాలి

వృద్ధులను సన్మానిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 1 : వృద్ధులు ఆరోగ్యవంతంగా ఉంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్ అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వయోవృద్ధుల ఫోరం భవనంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వృద్ధులు ఆరోగ్యంగా ఉండాలని తరుచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులను సరిగా చూడని వారికి చట్టం అండగా నిలుస్తుందని తెలిపారు. తల్లిదండ్రులను పోషించని వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. ప్రతి రోజూ నడక, వ్యాయామం చేయాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. యోగా, వాకింగ్, క్యారం వంటి పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మొక్కను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు పున్న రాజేశ్వర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఇసుక మాఫియా బెదిరింపులు

- తనిఖీలకు వెళ్లగా.. భయపెట్టి పరార్
- పోలీసుల అదుపులో ఇద్దరు

బిచ్కుంద, అక్టోబర్ 1: ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారని నమస్తే తెలంగాణలో 'క్వారీల మూత.. ఇసుక ఎత్తిపోత' అనే కథకంతో సోమవారం వార్త ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించారు. మైనింగ్ ఏడీ నగేశ్ సోమవారం రాత్రి హజ్గుల్, శెట్లూర్, ఖత్‌గావ్, పుల్కల్ గ్రామాల శివారుల్లో తనిఖీలు చేపట్టారు. ఎన్‌బురా శివారులో డంపుల నుంచి ఇసుకను జేసీబీ సహాయంతో టిప్పర్లలో నింపుతున్నట్లు గుర్తించారు. అక్కడికి అధికారులు వెళ్లగా.. మాఫియా అధికారులను బెదిరించింది. జేసీబీని వారిపైకి తీసుకువస్తున్నట్లు చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఒక టిప్పర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా.. ఏడుగురు అక్రమార్కులు.. తమ కారును కొద్దిదూరం వెంబడించినట్లు అధికారి నగేశ్ తెలిపారు. తాను బీర్కూర్ పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై రాజశేఖర్‌రెడ్డి అక్కడికి చేరుకొని టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్న మైనింగ్ అధికారులు

తుజాల్‌పూర్‌లో శ్మశాన వాటిక, కంపోస్ట్ షెడ్డులో పెరిగిన పిచ్చి మొక్కలను డోజర్‌తో తొలగిస్తున్న దృశ్యం

పిచ్చి మొక్కల తొలగింపు

బీబీపేట్, అక్టోబర్ 1 : మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో పలుచోట్ల ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలను పంచాయతీ సిబ్బంది తొలగింపజేయించారు. 'గ్రామాభివృద్ధిలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం' అనే శీర్షికన మంగళవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల స్పెషల్ ఆఫీసర్ సతీశ్ యాదవ్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ గ్రామ పంచాయతీ సిబ్బంతో గ్రామంలోని మురికి కాల్వల చుట్టూ, రోడ్డుకు ఇరువైపులా, శ్మశాన వాటిక, కంపోస్ట్ షెడ్డులో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగింపజేయించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గ్రామంలో పలు వార్డులను పరిశీలించారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీ ఆశయాల సాధన కోసం ముందుకెళ్తాం

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి

కామారెడ్డి, అక్టోబర్ 1 : గాంధీ ఆశయాల సాధన కోసం బీజేపీ ముందుకెళ్తుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన పర్యటించారు. స్వచ్ఛ భారత్, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న అనంతరం రాజారెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకరమణారెడ్డి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ సింధూశర్మ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్, మురళిధర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

షెడ్డు నిర్మాణ పనుల పరిశీలన

బాన్సువాడ/బాన్సువాడ టౌన్, అక్టోబర్ 1 : పట్టణంలోని ఏరియా దవాఖానలో రోగుల సౌకర్యార్థం నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ గంగాధర్, స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. బాన్సువాడలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ గంగాధర్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.

నీట్ ఫలితాల్లో విద్యార్థిని ప్రతిభ

సునైనారెడ్డి

కామారెడ్డి, అక్టోబర్ 1 : ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన చెప్యాల సునైనారెడ్డి రాష్ట్ర స్థాయిలో 272వ ర్యాంకు సాధించింది. నీట్ పరీక్షల్లో 720 మార్కులకుగాను 625 సాధించి గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నీట్‌లో సీటు రావడంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

ర్యాంకులు సాధించిన దంపతులు

భిక్కనూరు, అక్టోబర్ 1 : డీఎస్సీ ఫలితాల్లో భార్య భర్తలు ఉత్తమ ర్యాంకు సాధించారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన శ్యామ్‌రాజ్, సెకండరీ గ్రేడ్ టీచర్‌గా కామారెడ్డి జిల్లాలో నాలుగో ర్యాంక్ సాధిం చారు. ఆయన భార్య అరుణ సెకండరీ గ్రేడ్ టీచర్‌గా మెదక్ జిల్లాలో ఐదో ర్యాంకు సాధించారు.

వాహనం ఢీ.. వ్యక్తి మృతి

నస్రుల్లాబాద్, అక్టోబర్ 1 : బీర్కూర్ మండలం దామరంచలో మంగళవారం కల్లు వాహనం ఢీ కొని కనిగిరి చిన్న బాలరాజ్ మృతి చెందినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. సోమవారం రాత్రి కొంత మందితో కలిసి కల్లు దుకాణం లో కల్లు తాగుతున్నారు. దుర్కికి చెందిన కల్లు సప్లై వ్యాన్ దామరంచ దుకాణంలో వ్యాన్ డ్రైవర్ చాకలి సురేశ్ అజాగ్రత్తగా వాహనం నడిపించి కల్లుతాగుతున్న వారిపైకి ఎక్కించగా బాలరాజ్ మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష, జరిమానా

కామారెడ్డి, అక్టోబర్ 1 : తల్లి మరణానికి కారణమైన నిందితుడికి మూడేండ్ల జైలు శిక్షతోపాటు రూ.ఐదు వేల జరిమానా విధించినట్లు ఎస్సీ సింధూశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద కొండగల్ గ్రామానికి చెందిన వడ్డే నాగవ్వ కొడుకు వడ్డే నర్సింహులు మద్యానికి బానిసై తరుచూ తల్లి దగ్గర డబ్బులు తీసుకొని ఇబ్బంది పెడుతుండేవాడని అన్నారు. 29.03.2021 రాత్రి 10.30 గంటలకు కొడుకు తల్లితో డబ్బుల విషయంలో గొడవపడ్డాడు. డబ్బులు ఇవ్వకపోగా పక్కనే ఉన్న కర్రతో ఆమె ముఖంపై కొట్టడంతో కింద పడిపోయిందని అన్నారు. 31.03.2021న వడ్డే నాగవ్వ ఇంటి ఎదుట ఉన్న గోరుగంటి అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్ద కొడంగల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వడ్డే నర్సింహులును నేరస్తుడిగా గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసులో సాక్షాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో జిల్లా అదనపు జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ నిం దితుడికి మూడేండ్ల జైలు శిక్షతోపాటు రూ.ఐదు వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. పోలీసుల తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బిచ్కుంద సీఐ నరేశ్‌కుమార్, ఎస్సై మహేందర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ మురళి, సీడీవో మురళీకృష్ణ, రవిని ఎస్సీ అభినందించారు.

యోగా సభ్యులకు సన్మానం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 : రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో గెలుపొందిన జిల్లా యోగా సభ్యులు రాజ్‌కుమార్, లింగమూర్తి, అనిల్‌రెడ్డిని పలువురు సభ్యులు సన్మానించారు. కామారెడ్డి జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గురూజీ యోగా రాంరెడ్డి, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షుడు రఘుకుమార్, రమేశ్, వెంకటేశం, వేణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విండో అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకం

బాన్సువాడ రూరల్/భిక్కనూరు, అక్టోబర్ 1 : సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, విండో అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకమని దేశాయిపేట్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు అంబర్‌సింగ్ సంఘం సభ్యులను కోరారు. దేశాయిపేట్ గ్రామంలోని రైతువేదికలో మంగళవారం సహకారం సంఘం సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. విండో ఆదాయ, వ్యయాలను సొసైటీ కార్యదర్శి రాజిరెడ్డి చదివి వినిపించారు. ఈ సందర్భంగా రుణమాఫీపై రైతులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతులు సభలో కోరారు. సర్వసభ్య సమావేశానికి ఇబ్రహీంపేట్, పోచారం, చిన్నరాంపూర్, పులికుచ్చ తండా రైతులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామంలో సింగిల్ విండో మహాజన సభను నిర్వహించారు. ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని రైతులు ఏకాగ్రీవ తీర్మనం చేశారు. అనంతరం కార్యదర్శి శ్రీనివాస్ నివేదిక, ఆడిట్ రిపోర్ట్‌ను సభలో వివరించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు కిషన్ రావు, రాంరెడ్డి, పాలక వర్గం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కోడి పిల్లల అందజేత

బీబీపేట్, అక్టోబర్ 1 : బీబీపేట మండలంలోని ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు వెయ్యి కోడి పిల్లలను మండల ప్రత్యేకాధికారి సతీశ్ యాదవ్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ఎంపీవో కృష్ణ కలిసి మంగళవారం ఐకేపీ సిబ్బందికి అందజేశారు. బీబీపేటలోని బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి 10 వతరగతి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుకు ఉత్తమ రక్తదాత పురస్కారం

కామారెడ్డి, అక్టోబర్ 1 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా మంగళవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యక్తిగతంగా 74 సార్లు రక్తదానం చేయడంతో పాటు రక్తాన్ని సకాలంలో అందజేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలుకు ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని ప్రభుత్వం దవాఖానలో సూపరింటెండెంట్ డాక్టర్ రాంసింగ్ అందజేశారు.

సహాయకులను నియమించాలని ఏఈవోల నిరసన

లింగంపేటలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేస్తున్న ఏఈవోలు

లింగంపేట/ నాగిరెడ్డిపేట, అక్టోబర్ 1: డిజిటల్ క్రాప్ సర్వే చేయడం కోసం తమకు సహాయకులను నియమించాలని కోరుతూ లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు(ఏఈవో) నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం వారు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఒక్కో ఏఈవోకు ఐదు నుంచి ఎనిమిది గ్రామాల్లో సుమారు పది వేల ఎకరాల వరకు సర్వే చేయడం ఇబ్బందిగా ఉందన్నారు. ఇందుకోసం సహాయకులను నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సర్వే త్వరగా పూర్తిచేయాలని ఒత్తిడి తీసుకురావడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల జేసీ పిలుపు మేరకు నిరసన చేపట్టినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు రాకేశ్, సంతోష్, మధుసూదన్, అమీర్, నవ్య తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలో పనిచేస్తున్న ఏఈవోలు ప్రశాంత్, దివ్య, రవికుమార్, షఫీ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నిజాంసాగర్, అక్టోబర్ 1: మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో గంగాధర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. అనంతరం గ్రామంలోని పీహెచ్‌సీని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అంటువ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని డాక్టర్ సలోనిని ఆదేశించారు. ప్రజలకు శుభ్రమైన నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శి రవీందర్‌కు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అనురాధ, సహాయకురాలు సుజాత, ఆశ వర్కర్ రూప, కారోబార్ రాజు, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గంగాధర్

కరెంట్ షాక్‌తో గేదె మృతి

లింగంపేట, అక్టోబర్ 1: మండలంలోని భవానీపేట గ్రామంలో మంగళవారం కరెంట్ షాక్‌తో గేదె మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కత్తూరి కిషన్ గేదె మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. వ్యవసాయ బోరుబావికి విద్యుత్ సరఫరా చేసే తీగకు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.50వేల వరకు ఉంటుందని, ట్రాన్స్‌కో అధికారులు పరిహారం అందించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

శుభ్రమైన నీటిని అందించాలి

బిచ్కుంద, అక్టోబర్ 1: గ్రామాల్లో ప్రజలకు శుభ్రమైన తాగునీటిని అందించాలని ఎంపీడీవో గోపాలక్రిష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో నాలుగు రోజులుగా మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కౌశిక్ తాగునీటి సహాయకులకు పలు సూచనలు చేశారు. అనంతరం పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాచప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంపై అవగాహన

చేపల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న అధికారి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 1: చేపల పెంపకంపై మండలంలోని పలు గ్రామాల మహిళా సమాఖ్య సభ్యులు, రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు పలు సూచనలు చేశారు. చేపల పెంపకంలో పాటించాల్సిన మెళకువలు, పీఎం ఈజీపీ ద్వారా లోన్ ఏ విధంగా పొందాలనే విషయాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఐకేపీ డీపీఎం రమేశ్‌బాబు, ఎల్‌డీఎం రవికాంత్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు బెస్త శాంత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 1: గ్రామస్తులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో ప్రకాశ్ సూచించారు. మండలంలోని అడ్విలింగాల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు, తుప్పలను వెంటనే తొలగించాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలి

మద్నూర్, అక్టోబర్ 1: నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నిక కోసం దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ ముజిబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రతిసారీ ఓటరు జాబితా సిద్ధం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఓటు హక్కు ఉన్న వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు ఫారం 18, టీచర్లు ఫారం 19తో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నవంబర్ ఆరో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.

ఎర్రాపహాడ్‌లో పశువైద్య శిబిరం

లింగంపేట(తాడ్వాయి), అక్టోబర్ 1: తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ గ్రామంలో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ.. దేశీ ఆవుల్లో పాల ఉత్పత్తి పెంచడానికి మాస్ ఎంబ్రీయా ట్రాన్స్‌ఫర్ పద్ధతి ఆధారంగా సాహివల్ జాతి పిండాలను వాటి గర్భాశయంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పద్ధతిలో ఆరోగ్యవంతమైన దూడలను పొందవచ్చని సూచించారు. పాల ఉత్పత్తి కూడా అధికంగా ఉంటుందని, ఫలితంగా రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు.
శిబిరంలో భాగంగా ఆరు దేశీవాలి ఆవుల్లో పిండాలను ప్రవేశ పెట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రాంచెంద్రారెడ్డి, పశువైద్యులు రమేశ్, రవి, కిరణ్, శ్రావికతోపాటు సిబ్బంది పోచయ్య, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తేది: 01.10.2024
శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము
(దేవాదాయ ధర్మాదాయ శాఖ)
గ్రామము : చుక్కాపూర్, మండలము : మాచారెడ్డి, జిల్లా : కామారెడ్డి
టెండర్ ప్రకటన
ఇందుమూలముగా సమస్త గ్రామ ప్రజలకు భక్తులకు మరియు వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా దేవాలయములో రెండు (2) సంవత్సరముల పాటు అనగా తేది: 01-11-2024 నుండి 31-10-2026 వరకు నాణ్యత గల ప్రసాదములు విక్రయించుటకు గాను బహిరంగ వేలము తేది: 07.10.2024 రోజున ఉ॥ 11.00 గం॥లకు దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించబడును కావున ఆసక్తి కలవారు ముందుగా రూ॥1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు) మాత్రమే డిపాజిట్ చెల్లించి వేలములో పాల్గొనవలెను. వేలం షరతులు వేలం సమయం నందు తెలియజేయబడును.
సం/- కార్యనిర్వాహణాధికారి

వ్యక్తి అదృశ్యం

నాగారెడ్డిపేట, అక్టోబర్ 1: మండలంలోని తాండూర్‌కు చెందిన పల్లె పద్మారావు అదృశ్యమైనట్లు ఎస్సై మల్లారెడ్డి మంగళవారం తెలిపారు. పద్మారావు గత నెల 25వ తేదీన ఇంటి నుంచి వెళ్లాడన్నారు. తిరిగి రాకపోవడంతో చుట్టాలు, తెలిసిన వారి వద్ద గాలించినా ఆచూకీ లభించలేదన్నారు. దీంతో భార్య నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలి

లింగంపేట, అక్టోబర్ 1: మండలంలోని అన్ని పంచాయతీల్లో బుధవారం గ్రామ సభలు నిర్వహించాలని డీఆర్డీవో సురేందర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలో నిర్మించిన కంపోస్ట్ షెడ్డును మంగళవారం పరిశీలించిన అనంతరం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులు గుర్తించాలని సూచించారు. గుర్తించిన పనుల వివరాల ప్రణాళిక రూపొందించాలన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మల్లారి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంపోస్ట్ షెడ్డును పరిశీలిస్తున్న డీఆర్డీవో సురేందర్

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, RACCA RAVINDHAR (Old name) Changed My name & Surname as RACHA RAVINDHER (New Name) R/O H.no: 12-30 Vill & Mdl: Morthad Dist: Nizamabad .T.G.
NTZ-334755

CHANGE OF NAME
★I,RACHHA MANJULA (Old name) Changed My Surname as RACHA MANJULA W/o RACHA RAVINDHER, R/o H.no: 12-30, Vill & Mdl: Morthad,Dist: Nizamabad .T.G.
NTZ-334755

CHANGE OF NAME
★I, RACHHA SHANTAN (Old name) Changed My name & Surname as RACHA SHANTHAN (New Name) S/o RACHA RAVINDHER, R/o H.no: 12-30, Vill & Mdl: Morthad, Dist: Nizamabad .T.G.
NTZ-334754

CHANGE OF NAME
★I,JAYA KUMARI.G (Old Name) D/o.GATL A SATYANARAYANA Changed my name as JAYA POLAKAM W/o SURESH POLKAM R/o Flot no 202 A Block, Subhishi Gautami, Beside: cineplanet kompally. VTC: Qutubullapur, Po: Kompally, Sub Dist: Dundigal, Gandimisamma, Dist: Medchal Malkajgiri, T.G.
NTZ-334753

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉత్తమ సేవలను అందించాలి

లింగంపేట(తాడ్వాయి), అక్టోబర్ 1: తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సిబ్బందిని మంగళవారం సన్మానించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న రికార్డు అసిస్టెంట్ గౌతంతోపాటు ఉత్తమ రికార్డు అసిస్టెంట్‌గా అవార్డు పొందిన లక్ష్మిని ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం శాలువా కప్పి సన్మానించారు. ఉత్తమ సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్‌తోపాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో వి